నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
శనివారం | 28 జూన్ 2025 | పేజీలు 8




# దీపావళి నాటికి టిడ్కో ఇళ్ళు



**ఆర్థిక కష్టాలు ఉన్నా ఆగని ప్రజా సంక్షేమం, అభివృద్ధి**

**ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**

**గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం**

**మీడియాతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పి.నారాయణ**

**ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యక్రమాలపై సమీక్ష**

ఒంగోలు, మేజర్‌న్యూస్: టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు వాటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి సంబంధించిన కార్యకలాపాలపై సమీక్షించేందుకు శుక్రవారం ఆయన ఒంగోలు వచ్చారు. ప్రకాశం భవనంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం శాసనసభ్యులు కె.నారాయణ రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణలతో కలిసి మంత్రి సమీక్షించారు. అనంతరం సంబంధిత వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణమైనవిగా మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు చెప్పారు. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధి దారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు లోన్ రైజ్ చేసిందని, ఈ రుణం రీపేమెంట్ కాకపోవటం వలన బ్యాంకు ఖాతాలు ఎన్‌పి అయ్యాయని, ఈ



విషయాన్ని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బ్యాంకర్లకు రూ.140 కోట్లను చెల్లించామన్నారు. తద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసే ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైందని, ప్రకాశం జిల్లాలో మరో 15 రోజుల్లో

మిగతా 3లో

**రైతులను ఆదుకునేందుకే బర్లీ కొనుగోలు కేంద్రాలు: ఎమ్మెల్యేలు ఏలూరి, కొండయ్య**

చీరాల, పర్చూరు పొగాకు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు

5 లో...




## మంత్రి లోకేష్‌తో దామచర్ల భేటీ

**ప్రకాశం జిల్లా, ఒంగోలులోని సమస్యలపై ప్రస్తావన**



**'యువగళం' హామీలకు శ్రీకారం చుట్టాలని విజ్ఞాపన**

**ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు ఇవ్వాలి**

**నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మంజూరు చేయాలి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని ఉండవల్లి వారి నివాసంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా, ఒంగోలులో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా జిల్లాలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు, టీచింగ్ స్టాఫ్ సమస్యను తీర్చాలని కోరారు. ఒంగోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో భాగంగా హామీ ఇచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ త్వరగా మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం, పూర్తి సహకారం అందించాలని కోరారు. లోకేష్ కూడా ఒంగోలు అభివృద్ధిలో తన పూర్తి సహకారం ఉంటుందని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.

## అభివృద్ధి టిడిపి అజెండా

# విధ్వంసం కేరాఫ్ వైసిపి

**టిడిపి హయాంలోనే కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి**

**రప్పా.. రప్పా నరుకుతాం అన్న వ్యాఖ్యలు జగన్ సమర్థించడం సిగ్గుచేటు**

**11 సీట్లకు పరిమితం చేసినా జగన్‌కి బుద్ధి రాలేదు**

**నర్సింగోలులో గ్రామ సచివాలయం ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్ : అభివృద్ధి టీడీపీ ఎజెండా అయితే విధ్వంసమే వైసిపి ఎజెండా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. శుక్రవారం జరుగుమల్లి మండలం నర్సింగోలులో నూతన గ్రామ సచివాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి పాలనలోనే. ఈ గ్రామంలో దామచర్ల ఆంజనేయులు తారు రోడ్డు వేస్తే వైసీపీ కార్యకర్తలు ఆ రోడ్డును తవ్వేశారు. ఇంతకంటే హేయమైన చర్య మరొకటి లేదు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నాం. ఫించన్లు పెంచాం, ఉచిత

మిగతా 3లో

# పేదలు ఆనందంగా ఉండాలి

**ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**పట్టణంలో రూ.61 లక్షలతో 'అన్నా క్యాంటీన్' నూతన భవనానికి శ్రీకారం**

**శంకుస్థాపనలో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ అన్సారియా**



సింగరాయకొండ, మేజర్‌న్యూస్ : అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సింగరాయకొండలో 61 లక్షల రూపాయలతో నిర్మించనున్న అన్నా క్యాంటిన్ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాతో కలసి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2014-19లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నా క్యాంటీన్లను ప్రారంభించగా గత ప్రభుత్వం వాటిని మూసివేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రూ.5లకే పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటి వద్దకే రేషన్ అందచేయడం జరుగుతుందన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు వున్నా తల్లికి వందనం ఇస్తున్నామని, దీపం పథకం 2ను, పించన్ల పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ పేదల సంక్షేమ ప్రభుత్వంగా పని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సింగరాయకొండలో 61 లక్షలతో నిర్మించుకుంటున్న అన్నా క్యాంటీన్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రానున్న మూడు నెలల్లో ఈ అన్నా క్యాంటీన్ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అన్నా క్యాంటిన్ ఏర్పాటు

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## గ్రామాలలో శానిటేషన్ మెరుగుపడాలి: ఎంపిడివో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నెలకొన్న చెత్తను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులతో తొలగించే ఏర్పాటు చేయాలని ఎంపీడీవో నర్రానగలక్ష్మి పంచాయితీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేశారు. శానిటేషన్ ,స్వచ్ఛ సర్వేక్షన్, గ్రామీణ్ గురించి వివరించారు. ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్య ఘర్ గ్రామపంచాయతీలకు సోలార్ విద్యుత్ మరియు హౌసింగ్ గురించి పలు అంశాలు చర్చించారు.

## నేడు మంచి నీటి సరఫరా



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలోని రెవెన్యూ కార్యాలయం దగ్గర న్యూవేమవరం ఛానల్ కట్ట మీద నున్న నీటి సరఫరా చేసే మోటర్ మరమ్మత్తు ఐనదని భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ శు క్రవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దార రవి కిరణ్మయి మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీ మాంజి నాయక్ మరియు వాటర్ స్కీము సిబ్బందితో ఆమె చర్చించి,చెడి పోయిన మోటర్ స్థానంలో కొత్త మోటర్ బిగించెందుకు చర్యలుచేపట్టారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. శనివారం ఉదయము, దళిత వాడ వాటర్ ట్యాంకు,అద్దేపల్లి వాటర్ ట్యాంకు,కూరగాయలు మార్కెట్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ ల ద్వారా వచ్చే ఏరియాలకు నీటి సరఫరా జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గమనించి సహకరించగలరని సర్పంచ్ రవికిరణ్మయి కోరారు.

## విద్యార్థికి వీల్‌చైర్ బహుకరణ




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం లోని సూరేపల్లి వి పి ఆండ్ జియస్‌యం హైస్కూల్ నందు ప్రదానోపాద్యాయులుగా పని చేయుచున్న కూచిభోట్ల శ్రీనివాస శర్మ మండల పరిధిలోని ఎంపీపీస్ కోనేటిపురం పాఠశాల నందు 4 వ తరగతి చదువుచున్న విద్యార్థి మోర్ల పుర్నేశ్వర రావు కు మండల విద్య శాఖాధికారి యన్.దేవరాజ్ చేతుల మీదుగా వీల్ చైర్ ను బహుకరించారు.కార్యక్రమములో మండల ఐ ఈ ఆర్ టి టీచర్లు డి మేరీ ఇవాంజెలిన్,కె రత్నాకర్,ఎంపీపీస్ కోనేటిపురం పాఠశాల ప్రదానోపాద్యాయులు బి యన్ వి పద్మ రాణి మరియు అంగన్వాడి ఆయా నాగకుమారి ఆదితరులు పాల్గొన్నారు.

## కాపులకు 5 శాతం రిజర్వేషన్‌లను కల్పించాలి: వేల్పూరి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు ఇచ్చిన 10 శాతం లో,కాపులకు 5 శాతం రిజర్వేషన్ కేటాయించాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం భట్టిప్రోలు విలేకర్లతో మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం కాపులకు 5 శాతం కేటాయిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదని,అదే విధంగా అన్ని జిల్లాల్లో కాపు భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని,కాపు కార్పొరేషన్ కు తక్షణమే నిధులు మంజూరు చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 34 మందికీ 6వ విడతగా మంజూరు అయిన, రూ,34,88,968-00 లు (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఎనినిది రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 276 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,86,93,616 -00 లు (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల తొంబై మూడు వేల ఆరువందల పహారు రూపాయలు) అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు సంక్షేమ వరాలు





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలోని నూతనంగా నిర్మించిన మసీదు-ఏ-క్యూబాని శుక్రవారం టిడిపి నాయకులు అనగాని సత్యప్రసాద్ లో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మసీదు నిర్మాణం ఎంతో అందంగా నిర్మించాలన్నారు. ఇలాంటి మసీదు గ్రామ నడిబొడ్డులో ఉండటం వలన ముస్లిం సోదరులు అందరికీ నమాజ్ చేసుకోవడంలో అందుబాటులో ఉంటుందన్నారు. అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ నిజాంపట్నంలో ముస్లిం సోదరులందరూ ఐక్యమత్యంతో ఉండి ఏ పని అయినా సాధించగలరు అనటానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, దండమూడి దండమూడి ధరణి కుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రసాదం వాసుదేవ, మరక శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, ఫైబర్ బోట్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, వైస్ ప్రెసిడెంట్ మార్కండేయులు, మసీదు కమిటీ పెద్దలు తాజుద్దీన్, అలీ ఖాన్, మహబూబ్ సుభాని, జిలాని, కాజా మొహిద్దిన్, సిరాజ్ పాపా పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్ గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లె లో గత 8 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయుల బదిలీలల్లో భాగంగా హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తు న్న మొర్రి పిచ్చయ్య బదిలీపై కొమరోలు మం డలంలోని అల్లినగరం జిల్లా ఉన్నత పాఠ శాలకు, ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేస్తున్న జక్కా రమాదేవి బదిలీపై గిద్దలూరు పట్టణం లోని బాలికలోన్నత పాఠశాలకు, ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న జగజ్జీవన్ కుమార్ బదిలీపై గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్ కు బదిలి కాబడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు యం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్ర మం ఏర్పాటు చేసి ముగ్గురిని ఘనంగా సన్మాని ంచారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ఉపా ధ్యాయులు ఈ పాఠశాలతో తమ అనుబంధా లను, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు విద్యాపరమైన విషయాలను తెలి పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జనార్దన్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, బాలసుందరం, సుబ్బారావు,చంద్రకళ నాగరాజు, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## రామయ్యకు మంత్రి స్వామి ఘన నివాళి


టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని విజయ కుమార్, చినబాబు తండ్రి అయిన కామని రామయ్య భౌతిక కాయానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యపరిచారు. అలాగే కుటుంబ సభ్యులకు మంత్రి డాక్టర్ స్వామి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండలంలోని ప్రముఖ నాయకులు, పారిశ్రామికవేత్తలు కామని రామయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## ఆటో బైక్ ఢీకొని గాయాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఎదురు దురుగా వస్తున్న ఆటో ద్విచక్రవా హనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన శుక్రవారం కొల్లూరు మండలంలో చోటు చేసుకొంది. బంధువులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... చుండూరు నుండి సుగ్గునలంక భార్య దగ్గరికి బైక్ పై పడాల సప్తగిరి వెళుతుండగా పెదలంక బస్టాండ్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో బైక్ ను ఢీకొనడంతో ఆటో కి చెందిన ఇనుప రాడ్డు కుడి కాలులో నుండి వెనుక భాగానికి వచ్చింది. సప్తగిరి ని వెంటనే 108 లో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కాలు లో వున్న రాడ్డు ను తీసివేసిన తరువాత మెరుగైన వైద్యం కోసం గుంటూరు కిమ్స్ ఆసుపత్రికి తరలించారన్నారు. సప్తగిరి ని సాఫ్ట్వేర్ లో పనిచేస్తాడని బంధువులు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గ్రామ చావడి నందు ప్రధానోపాధ్యాయుడు బదిలీపై వెళ్తున్న తత్తూరి రత్న ప్రసాద్, ఇటీవల ప్రమోషన్ ద్వారా బదిలీపై వచ్చిన ప్రధానో ఉపాధ్యాయురాలు పీవీ రవణమ్మను, దీర్ఘకాలం పాటు పని చేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు సుష్మ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పివి రమణమ్మ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలతో పాటు విద్యార్థుల అభివృద్ధికి పాటుపడిన ప్రధానోపాధ్యాయుడు తత్తూరి రత్న ప్రసాద్‌కు, పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. వారి కృషి ఫలితంగా పాఠశాల మంచి అభివృద్ధిలో ఉందని తెలిపారు. సన్మాన పివి రమణమ్మ, తత్తూరి రత్న ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలకు తాను చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానం చేసి ఆనందింప జేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని తెలిపారు. ప్రమోషన్‌పై వచ్చిన ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌ని పాఠశాల ఉపాధ్యాయులు కోటపాటి శ్రీనివాసులు, బాలకృష్ణ నాయక్, సిబ్బంది ఘనంగా వీరిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పేదలు ఆనందంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** వలన ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు.

ఎస్సీ బాలుర వసతిగృహ ఆధునీకరణ పనులు పరిశీలన

అనంతరం ఎస్సీ బాలుర వసతిగృహాన్ని సందర్శించి జరుగుచున్న ఆధునీకరణ పనులను మంత్రి డాక్టర్ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలసి పరిశీలించారు. ఆధునీకరణ పనులు త్వరితగతిన, నాణ్యతతో పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ళు

**మొదటి పేజీ తరువాయి** ఎల్అండ్‌టి సంస్థ ప్రతినిధులు నిర్మాణ పనులను చేపడతారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 85 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ రెండో తేదీ నాటికి ఫ్రీజ్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే 40 లక్షల టన్నుల చెత్తను ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు. ఒంగోలులో రోడ్ విస్తరణ వలన నష్టపోయే వారికి టిడిఆర్ బాండ్స్ ఇస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అపార అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించామని, వీటిలో రెండు లక్షల 25 వేల మంది భోజనం తింటున్నట్లు మంత్రి చెప్పారు. ఈ దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసకొచ్చి హామీ ఇచ్చినట్లుగా 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి టిడిపి అజెండా.. విధ్వంసం కేరాఫ్ వైసిపి

**మొదటి పేజీ తరువాయి** గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. రప్పా రప్పా నరుకుతాం అన్న వైసీపీ కార్యకర్తల వ్యాఖ్యలు జగన్ సమర్థించడం సిగ్గుచేటు. అమరావతి మహిళల్ని అసభ్యకరంగా మాట్లాడిన వారిని జగన్ వెనకేసుకొచ్చారు. వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా జగన్‌కి బుద్ధి రాలేదని మంత్రి స్వామి అన్నారు.

## పట్టణంలో దుకాణాల తొలగింపు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలపై మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద్‌రెడ్డి చర్యలు చేపట్టారు. ప్రధాన వీధుల్లో టిన్ షెడ్లు, తాత్కాలిక కట్టడాలు, కటౌట్లు తొలగింపునకు ఆదేశాలు జారీ తొలగించారు. సైడ్ కాలువలలో పేరుకుపోయిన చెత్త, మురుగు, తొలగించే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రానున్న వర్షాకాలంలో నీటి నిల్వలు, రహదారుల ముంపును నివారించడమే లక్ష్యంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.



# చీరాల బర్లీ కొనుగోలు కేంద్రంలో ఆసక్తికర పరిణామం

- ఎమ్మెల్యే ఏలూరిపై వైకాపా వైస్ ఎంపిపి పొగడ్తల వర్షం
- బర్లీ రైతుల పాలిట ఎమ్మెల్యే ఏలూరి దేవుడంటూ కితాబు
- ప్రభుత్వం కొంటుందంటే నమ్మలేకపోయా చేసి చూపారు
- ప్రభుత్వాన్ని ఒప్పించి... రైతులు కండగా నిలిచి
- చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం కొనుగోలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రంలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంది. కారంచేడు వైఎస్ఆర్సిపి నేత మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యార్లగడ్డ సుబ్బారావు బర్లీ కొనుగోలు కేంద్రంలో పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రైతుల పాలిటి దేవుడంటూ కొనియాడారు. ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోలు చేయడం కష్టతర కార్యక్రమం అని, చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా నల్లబర్లీ పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేసేలా అనుమతులు తీసుకురావడం అభినందనీయం అని కొనియాడారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోల చేస్తుందని అనుకోలేదన్నారు. కొనుగోలు కేంద్రాలు చివరి ఆకు వరకు కొంటాం... తొందరపడవద్దని, వ్యాపారులకు బలైపోవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. ఆయన చెబితే.. నాకు కొంత అనుమానం ఉంది.. నేను నమ్మలేకపోయాను అని వ్యాఖ్యానించారు. రైతుల పాలిట దేవుడిలా బృహత్తర కార్యక్రమాన్ని భుజాన వేసుకొని, చాలా కష్టపడి రైతులకు అండగా నిలిచాడని కొనియాడారు. ఎమ్మెల్యే ఏలూరికి ప్రభుత్వానికి పొగాకు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదనిఎందుకంటే గత ప్రభుత్వంలో కూడా నల్లబర్లీ పొగాకు బోర్డు లేదన్నారు. ఆయనకు అవసరం లేకపోయినా రిస్క్ తీసుకొని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టారన్నారు. ప్రజలకు సేవ చేయాలని ఆలోచన సహజంగా ఏ వందమందిలో ఒకరికే కలుగుతుందన్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తీసుకొచ్చి పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టారని వెల్లడించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి పెద్ద మనసుతో మార్క్ ఫైడ్ ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కొనుగోలు కేంద్రాలలో రాజకీయాలకతీతంగా 99% రైతులందరికీ న్యాయం జరుగుతుందని స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. పొగాకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చర్యలు తీసుకుంటున్నారు. రైతాంగం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి రుణపడి ఉంటుందని పేర్కొన్నారు.

# సీఎంను కలసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కాపురం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై సిఫార్సు లేఖల అంచనాలు అందజేశారు. వీటిలో మార్కాపురం పట్టణం నుంచి రైల్వేస్టేషన్ రోడ్, మార్కాపురం నుంచి తర్లుపాడు రోడ్, మార్కాపురం పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇందిరమ్మ కాలనీలో తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, దూపాడు సాగర్ కుడికాలువ నుంచి మార్కాపురం పట్టణానికి తాగునీరు పైపులైన్ అభివృద్ధి వంటి పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. నిధులు కేటాయించి, త్వరగతిన పూర్తి చేయడానికి పూనుకోవాలని కోరారు. సీఎం స్పందిస్తూ త్వరలోనే వీటన్నిటిపై దృష్టి సారించి నిధులు కేటాయిస్తామని తెలియజేశారు.






## క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ శుక్ర వారంతో ముగిసిందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలిపారు. కళాశాలలోని ఆర్యభట్ట సెమినార్ హాల్‌లో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల డీన్ ఆఫీస్, నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ చెన్నై, సంయుక్తంగా ఈ ఎఫ్ డీపీ నిర్వహించారు. పెడగాగి స్ట్రాటజీస్ ఫర్- 21 సెంచరీ అనే అంశంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ పర్యవేక్షించారు. ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అధ్యక్షత వహించారు. కళాశాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ ఎఫ్ డీపీ ఎంతగానో ఉపయోగపడిందని, టీచింగ్ పెడగాగిలో కొత్త అంశాలను నేర్చుకున్నట్లు ఎఫ్ డీపీకి హాజరైన ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

**నగరపాలక సంస్థ కార్యాలయము - ఒంగోలు**

**వేలం నోటీసు**

ఈ కార్యాలయము ఆర్.ఓ.సి. నెం. 2806/2022-ఎ1, తేది. 27-5-2025 మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ యాజమాన్యం నందు గల శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లోని పాత చేపల మార్కెట్ నందలి షాపులు, పూల షాపులు, రీటైల్ షాపులు, మరియు ఎన్.టి.ఆర్. కళాపరిషత్ లీజుకు లీజుకు ఇచ్చుటకు తేది. 08-07-2025న ఉదయం 11.00 గం.లకు ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు టెండర్ / బహిరంగ వేలం షరతులకు లోబడి నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయముల నోటీసు బోర్డు నందు గాని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ఉంచబడిన వేలం నోటీసు ద్వారా తెలుసుకొనవచ్చును. మరియు కార్యాలయ పనివేళలలో రెవెన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

కమీషనరు
**ఒంగోలు నగరపాలక సంస్థ**

**గ్రామ పంచాయతీ కార్యాలయం - కొత్తపట్నం**

ఆర్.ఓ.సి.నెం. 15/2025 **టెండరు ప్రకటన** తేది : 26-06-2025

ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, కొత్తపట్నం గ్రామ పంచాయితీ నందు తేది. 01-07-2025 నుంచి 30-06-2026 వరకు ఒక సంవత్సరంనకు ఈ దిగువున పనులకు నెలవారీ కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించుటకు తేది. 03-07-2025న ఉదయం 11.30 గం॥లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును మరియు అదేరోజు మధ్యాహ్నం 2.00 గం॥లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి గలవారు టెండరు ధరావత్తు ఫీజు రూ. 500/-లు చెల్లించి రశీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణముచూపకనే టెండర్లు రద్దు చేయుటకు మరియు వాయిదా వేయుటకు గ్రామపంచాయితీకి పూర్తి అధికారము కలదు.

| వ.నెం. | పని వివరములు | కాలము | ధరావత్తు రూ. ఒక్కొక్కరికి |
|---|---|---|---|
| 1. | స్వీపర్లు - 7 | 01-07-2025 నుంచి 30-06-2026 వరకు | రూ. 500/- |
| 2. | టర్న్‌కాక్ - 2 | | |
| 3. | ఇంజన్‌డ్రైవర్ - 2 | | |
| 4. | ట్రాక్టర్ డ్రైవర్ - 2 | | |
| 5. | ఎలక్ట్రీషియన్ - 1 | | |
| 6. | ప్లంబర్ - 1 | | |

నిబంధనలు : 1. కాంట్రాక్టు ఒక సం॥రం కాలము వరకు 01-07-2025 నుంచి 30-07-2026 వరకు అమలులో ఉండును.
2. గ్రామ పంచాయతీలో నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనం చెల్లించబడును.
3. కాంట్రాక్టు రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు.
4. కాంట్రాక్టరు పని సంతృప్తికరంగా లేని యెడల అతని స్థానములో మరొకరిని నియమించు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు.

పంచాయితీ కార్యదర్శి, కొత్తపట్నం

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రాకేష్‌వర్మ గాయత్రి పెట్రోలు బంకు ప్రారంభం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం రోడ్డులో ఎఫ్సీఐ గోడౌన్స్ ప్రక్కన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు రాకేష్ వర్మ నూతన గాయత్రి పెట్రో పవర్ (పెట్రోల్ బంక్) ని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య , బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. గ్లోరియా, ఎం.ఆర్.ఓ. సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయ ప్రకాష్ నారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,పేరలి బాలకృష్ణమూర్తి, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,నక్కల వెంకటస్వామి, మాదా శ్రీనివాసరావు, పీతా శ్రీనివాసరావు, షేక్ బాజి,కట్టా సుజాత, రావి రాంబాబు రెడ్డి,బొద్దుకూరి విజయ, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్ మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి,నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







## తప్పుడు పత్రాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: తప్పుడు పత్రాలు ఇచ్చిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కర్లపాలెం గ్రామానికి చెందిన పిట్ల లిఖితారెడ్డి,వైష్ణవి లు కలెక్టర్ జె.వెంకట మురళి ని అభ్యర్థించారు. కర్లపాలెం గాయత్రి పెట్రోలు బంకును ప్రారంభించడానికి వచ్చిన కలెక్టర్ వెంకట మురళికి చిన్నారులు అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా లిఖిత, వైష్ణవి లు మాట్లాడుతూ ఎవిరాజుపాలెంకు చెందిన మా నాన్న వెంకట తిరుపతిరెడ్డి ఆర్మీలో పనిచేసి వచ్చి సుమారు 7 సంవత్సరాలు క్రితం మా నాన్న అమ్మ చనిపోయారన్నారు. మా నాయనమ్మ కోటేశ్వరమ్మ గార్డియన్ సర్టిఫికెట్ పొంది మమ్ములను చదివిస్తూ పోషిస్తుందన్నారు.మాకు వచ్చే పెన్షన్ డబ్బులు రాకుండా రెవెన్యూ అధికారులు ఫోర్జరీ పత్రాలతో తప్పుడు ఫ్యామిలీ సర్టిఫికెట్ వేరే వారికి ఇచ్చారన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులపై విచారణ చేసి మాకు పెన్షన్ డబ్బులు వచ్చే విధంగా చూడాలని లిఖితా ,వైష్ణవి కోరామని తెలిపారు.

## చందోలు సిహెచ్‌సి వైద్యురాలుగా బేగం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు డాక్టర్ షేక్ సుహానా బేగం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె పూర్వం కర్లపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై చందోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు నియమితులయ్యారు. ఆ స్థానంలో విధులు నిర్వహించిన దివ్యశ్రీ కాట్రపాడు హెల్త్ సెంటర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బేగంకు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## స్కిల్ సెంటర్‌కు స్థల పరిశీలన



సూర్యా ప్రతినిధి బాపట్ల: బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవన నిర్మాణానికి స్థలాన్ని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అందుకు అనువైన స్థలం కావాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం స్థల అన్వేషణ చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ముందుగా కౌన్సిలింగ్ సెంటర్, తరువాత ట్రెనింగ్ సెంటర్, ఎం ఎస్ ఎం ఈ బ్యాంకు రుణాలను అందజేయడానికి ఒక కమిటీ సభ్యులు ఉండేందుకు భవన సముదాయాలను నిర్మించాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆలోచనగా ఉన్నట్లు చెప్పారు.

# నాణ్యమైన కల్తీ లేని ఆహారం తీసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళలు స్థాపించిన యూనిట్ ల ద్వారా నాణ్యమైన కల్తీలేని ఆహార పదార్థాలను వాడుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం పంచాయతీ జాతీయ రహదారి పక్కన డ్వాక్రా మహిళ గురవసాల వెంకటేశ్వరమ్మ పీఎం ఎఫ్ ఎం ఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను సందర్శించారు.గానుగ ద్వారా తీసిన వంట నూనె ఉత్పత్తి పరిశీలించారు.లబ్ధిదారులు ఉత్పత్తి చేసిన వంట నూనెను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ డ్వాక్రా మహిళ వెంకటేశ్వరమ్మను ఆదర్శంగా తీసుకొవాలన్నారు.ప్రతి ఇంటిలో వ్యాపార ,పారిశ్రామికవేత్తలను తయారు చేయాలన్న ప్రభుత్వ కలలను సాకారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు పిడి కె.శ్రీనివాసరావు, తహశీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, యూనియన్ బాంక్ మేనేజర్ మానస ,ఏపీఎం లు శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసు,దమ్మన్నవారిపాలెం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ వెంకటేశ్వరరావు ,సీసీ రాఘవ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపైనే ప్రసవించిన మహిళ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చిత్తు కాగితాలు వేరుకుంటూ జీవనం సాగిస్తున్న మహిళకు పరిశుద్ధ కార్మికులు పురుడు పోసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక చీలు రోడ్డు సెంటర్ పాండురంగ స్వామి గుడి పక్కన ఉన్న పాత ఇనుప కొట్టు ముందర నిండు గర్భిణీ తను సేకరించిన వస్తువులు అమ్మటానికి దుకాణానికి వచ్చి నిప్పులతో రోడ్డుపైనే ప్రసవం జరిగి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ సమయంలో వైద్య సేవలు అందించే అవకాశం లేకపోవడంతో ఆ ప్రాంతం కార్మికులు ఆమెకు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. ఆ మహిళకు పరిచర్య చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు పరిశుద్ధ కార్మికులను అభినందించారు.

## రూ.2 కోట్లతో జెట్టి నిర్మాణం



సూర్యా ప్రతినిధి బాపట్ల: బాపట్ల మండలం అదవి పంచాయతీ ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ సిమెంట్ కాంక్రీట్ పనులకు 2 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. శుక్రవారం అదవి పంచాయతీలోని ఈపూరుపాలెం స్ట్రెట్ కట్ కాలువను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివాదానికి కారణమైన భూమిపై కమిటీ ఏర్పాటు చేశామన్నారు. సి మౌత్ అభివృద్ధి కొరకు 2 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. సి మౌత్ కాలువ వద్ద డ్రెడ్జింగ్ ద్వారా పూడిక వెలికితీత పనులు త్వరలో ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. సి మౌత్ తీరా ప్రాంతంలో జెట్టి నిర్మాణం చేపడతామని చెప్పారు. జెట్టి నిర్మాణంతో మత్స్యకారులు పడవలు నిలుపుటకు సులువుగా ఉంటుందన్నారు. 6 నెలలలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు,ఎంపిటిసి డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ పరిధిలో చెర్లోపల్లె, ఏకునాంపురం, తుమ్మకుంట గ్రామాలలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మోహనరావుతో కలిసి పర్యటించి ప్రజలకు అవసరమైన తాగునీటి వసతులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా కావలసిన పైపులైన్లు, బోరు మోటర్ల మరమ్మతులు తాగునీటికి సంబంధించి ఇతర సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వెంగయ్య, సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో అన్నిగ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని టిడిపి కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధి, మౌళికవసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నట్లు అదేవిధంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో చెర్లోపల్లె గ్రామపంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ప్రజలకు అవసరమైన అన్నివసతులు కల్పించడానికి కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన ఆర్.వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మోహనరావు, ఉపాధి క్షేత్ర సహాయకుడు కె.సూర్యప్రకాష్, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

# వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఆర్థిక స్వావలంబన: ఎంపిడివో

దర్శి, మేజర్‌న్యూస్: నైపుణ్య అభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో దర్శి మండలం పోతవరం పంచాయతీ తిమ్మాయపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు టైలరింగ్ శిక్షణ ప్రారంభించబడినది. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సౌజన్యంతో జన శిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దర్శి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధునిక కాలంలో మహిళలు తప్పకుండా ఏదో ఒక వృత్తి శిక్షణ నైపుణ్యం ద్వారా వారు ఎంచుకున్నటువంటి వృత్తి యందు మెలుకువ నేర్చుకొని తద్వారా స్వయం ఉపాధి పొందవచ్చునని ఆయన అన్నారు. దళిత బహుజన రిసోర్స్ కో-ఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శ్యామ్ సునీల్ మాట్లాడుతూ మహిళలకు, గృహిణిలకు వివిధ రకాల వృత్తి,విద్య,శిక్షణ కార్యక్రమాల ద్వారా వారిలో నైపుణ్యము లను కల్పించామన్నారు . ఈ కార్యక్రమంలో డి బి ఆర్ సి రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యురాలు సుబ్బులమ్మ, యం. హేమలత, శిక్షణ పొందుతున్న మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలకు చేరువ కావాలి

### జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నిర్దిష్ట గడువులోపు అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రకాల రాయితీలకు 63 క్లెయిములకుగాను 93.32 లక్షల రూపాయలను మంజూరు చేశారు. సులభతర వాణిజ్య విధానంలో దేశంలో మన రాష్ట్రం ప్రథమ స్థానం పొందడానికి 2024 -25లో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 16 శాఖలకు అనుమతుల కోసం ధరఖాస్తు చేసిన 2360 యూజర్స్‌ను తమ శాఖలకు చెందిన నోడల్ ఆఫీసర్స్ సంప్రదించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో యూజర్స్ అనుకూలతగా స్పందించేలా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులను నిర్దిష్ట గడువు సమయం వరకు వేచి ఉండకుండా త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా అన్నీ శాఖల అధికారులను సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, ఒంగోలు వారు ర్యాంప్ స్కీమ్స్ ద్వారా జిల్లాలో నాలుగు నియోజక వర్గాలలో నిర్వహించిన వర్క్ షాపులను పిఎంఈజీపి పథకంను కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిశ్రమ సంస్థ మేనేజర్ శ్రీనివాస రావు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం

### ఎమ్మెల్యేలు ఏలూరి, కొండయ్యలు



చీరాల, మేజర్‌న్యూస్: పొగాకు రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ కొనుగోలు కేంద్రాల ద్వారా వారికి న్యాయం చేస్తుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అన్నారు. శుక్రవారం చీరాల వేర్ హౌస్ గౌడన్‌లో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతో కలసి ఆయన పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు.తేమలేని పొగాకు బేళ్లు కొనుగోలుకు తీసుకోని రావాలని రైతులకు సూచించారు. పొగాకు కొనుగోలు విషయంలో రైతులు అధైర్యపడొద్దని ఆయన చెప్పారు. చివరి ఆకు వరకు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన ప్లాస్టిక్ ఇండస్ట్రీ

### నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటాం:జీవి,లలిత్






దర్శి, మేజర్‌న్యూస్: కురిచేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిడతల నెమలయ్య కు చెందిన రంగస్వామి ప్లాస్టిక్ ఇండస్ట్రీ అగ్నికి ఆహుతి అయింది. ఈ సంఘటన తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, దర్శి నియోజకవర్గ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్ శుక్రవారం సంఘటన ప్రాంతాన్ని సందర్శించి నెమిలయ్యకు ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదాన్ని గల కారణాలను వెంటనే కనిపెట్టాలని సంబంధిత ఫైర్ పోలీస్ అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా నెమిలలయ్యను అడిగి వివరాలను తెలుసుకున్నారు. దాదాపు మూడు కోట్లు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుల నెమిలయ్య తెలిపారు. దీనిపై స్పందించిన జీవి, లలిత్ సాగర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా నెమిలయ్య ఈ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.


ఈ కార్యక్రమంలో జీవి ఆంజనేయులుతో పాటు మున్సిపల్ చైర్మన్ దస్తగిరి షకీలా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మాజీ కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, కురిచేడు మండల టిడిపి నాయకులు, దర్శి నియోజకవర్గం లోని వివిధ హొదాల్లో ఉన్న టిడిపి నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన అనూష




దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలోని ఏపీ మోడల్ స్కూల్‌కు ప్రభుత్వం వంట సామానులను ప్రభుత్వం అందజేసింది. ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్‌కి సంబరం సమగ్ర శిక్షణా అభయాన్ పథకం కింద వంట పాత్రలను అందజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మోడల్ స్కూల్ చైర్మన్ గోపు శెట్టి అనూష కృతజ్ఞతలు తెలియజేశారు.లోకేష్ విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారని అనూష అన్నారు.

# 32 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని 16 గ్రామాలలో 32 మందికి 14,17,899 లక్షల వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటికి వెళ్లి అందచేసి గ్రామాలలో ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసు కుంటూ పలు పాఠశాలను, గ్రామ సచివాలయలను సీసీ రోడ్డులను సైడ్ డ్రైన్స్‌లను సంతనూతలపాడు నియోజక వర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తెల్ల మనోజ్ కుమార్, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మీవరప్రసాద్, క్లస్టర్ ఇంచార్జిలు గుమ్మడి సాయిబాబా, ఈదర నాని, కొనిజెటి ధనుష్, పల్లపోతు సాయి చరణ్, మరెళ్ల శేసయ్య, షైక్ కాజవాలి, ఆళ్ళ నాగార్జున, చాట్ల నారాయణ, వెంకటేశ్వర్లు, కనగాల శ్రీను, జాన్సన్, లంబు నాగేశ్వరావు, ముద్దన రవి, తెల్ల మధు, ఈదర రాజా, నందిగం కోటయ్య, స్వర్ణ కిషోర్, మెట్టు సుబ్బయ్య, పైడి నాగేశ్వరావు, మరెళ్ల శ్రీను, ఆంజనేయులు, మండల నాయ కుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ప్రక్రియ వెంటనే నిలుపుదల చేయాలి

### మీడియాతో కాంగ్రెస్ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ బిఆర్ గౌస్




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రం లో జరుగుతున్న విద్యుత్తు స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళనను ఉధృతం చేస్తామని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బిఆర్ గౌస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఒంగోలులోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ ఎస్సీ విభాగం కో చైర్మన్ వద్దండి మల్లికార్జునరావుతో కలిసి బిఆర్ గౌస్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించాల్సిన సేవల నుండి తప్పుకునేందుకు ప్రైవేటు వ్యవస్థలతో చేతులు కలిపి ప్రైవేటు వ్యక్తులకు లాభాలను అప్పచెబుతున్నారని, దీనివలన ప్రజల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు సేవల పేరుతో అదాని గ్రూపుకు వేల కోట్ల రూపాయలు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు సిద్ధమయ్యాయన్నారు.గత ప్రభుత్వం అదాని గ్రూపుతో ఒప్పందం చేసుకుందని, అయితే గతంలో దీనిని తీవ్రంగా వ్యతిరేకించి గగ్గోలు పెట్టిన తెలుగుదేశం పార్టీ, ఈరోజు అధికారంలోకి వచ్చాక అదే ప్రక్రియను అమలు చేస్తుందని, ఏ ఫలితాలు ఆశించి ప్రభుత్వం ఈ ప్రక్రియను కొనసాగిస్తుందో ప్రజలకు తెలియజే యాలని అన్నారు. స్మార్ట్ మీటర్ల జోలికి వెళ్లాలని బిఆర్ గౌస్ కోరారు. ప్రజలంతా ఏకమై స్మార్ట్ మీటర్ల అమర్చు ప్రక్రియను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

## జిల్లా కలెక్టర్‌కు అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏడాది కాలం పూర్తి చేసుకున్న తమీమ్ అన్సారియాని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ,ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది సత్కరించారు. రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన రావు, జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రశాంత్, ఏపీ జెఎసి ఉమెన్ వింగ్ చైర్మన్ జయలక్ష్మి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, కలెక్టరేట్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# శివాలయం కోనేరు పనులు పున:ప్రారంభం

యర్రగొండపాలెం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని యర్రగొండపాలెం శివాలయం వద్ద కోనేరు పునర్నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభం అయ్యాయి. 30 ఏళ్లగా కోనేరు అభివృద్ధి ఎవరు పట్టించుకోలేదని అయితే ఈసారి ఆ పరిస్థితి లేదని కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు సారధ్యంలో కోనేరు పున:నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టి శుక్రవారం ప్రారంభించారు. మరుగున పడిన చరిత్ర భావితరాలను అందించేందుకు ప్రయత్నం మొదలైంది. యర్రగొండపాలెంలో కోనేరును అభివృద్ధి





చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కోనేరును ఆ రోజుల్లో అత్యద్భుతంగా నిర్మించారు. భూమి లోతుల్లో పాతాళంలో ఉన్నామనే ఆలోచన ఈ కోనేరులో దిగిన వారికి కలుగుతుందని ఈ కోనేరు చరిత్ర చెబుతుంటారు. శిథిలావస్థకు చేరిన ఈ కోనేరుని తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు అభివృద్ధి చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఆలయానికి సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు.

## పశు, జీవరైతుల సంక్షేమానికి ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశు పోషకులు, గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమాభివృద్ధికి రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతతో కృషి చేస్తున్నట్లు మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అన్నారు. అదేవిధంగా జీవాలకు నట్టల నివారణకు ముందుగానే మందులు పంపిణీచేసి అవసరమైన అన్నిచర్యలు తీసుకునేలా పశువైద్యసిబ్బందిని గ్రామాల్లో అందుబాటులో ఉంచి జీవాలు వ్యాధులబారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జీవాల పెంపకందార్లు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, రెవెన్యూ, పశువైద్య సిబ్బంది, పశు, జీవ రైతులు పాల్గొన్నారు.

## దేవస్థానం భూమి వేలంపాట వాయిదా

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కళిపా లెం గ్రామంలో వేంచేసి ఉన్న కాళ్ళెమ అమ్మవారి దేవస్థాన మునకు సంబంధించి కళ్ళెపా లెంలో ఉన్నా సర్వే నెంబర్ 437/2 య 4 ఎకరాలు చెరువు భూమిని శుక్రవారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఎస్ .కుమార్ బాబు ఆధ్వర్యంలో సచివాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించగా ఆ చెరువు భూమిని వేలంపాట




పాడుటకు గ్రామస్తులు ముందుకు రాలేదని ఎండోమెంట్ కార్యనిర్వాహణ అధికారి ఎం. నాగయ్య తెలిపారు. గ్రామస్తులు వేలం పాట పాడుటకు ముందుకు రాలేదని విచారించగా ఆ చెరువు భూమి చింత రేవుకి ఆనుకుని ఉన్నదని వరద వచ్చినప్పుడు చెరువు మునిగిపోతుందని అందుకే చేపల చెరువు సాగు చేసుకుటకు రైతులు ముందుకు రావడం లేదని విచారణలో తేలగా ఈ విషయంపై ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకువెళ్తానని అప్పటివరకు వేలంపాట వాయిదా వేస్తున్నట్లు నాగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది ఉన్నారు.

## విశ్వశాంతి పూర్వ విద్యార్థినికి ఐఐటి సీటు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పూర్వ విద్యార్థిని వాకా నేహశ్రీ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ) (ఖరగ్‌పూర్)లో సీటు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని కరస్పాండెంట్ ఎమ్ పి వెంకటరావు అన్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో నెహశ్రీ ని ఘనంగా సత్కరించారు. యీ సందర్భంగా వెంకటరావు, హెచ్ ఎమ్ ఫణి పార్థసారధు లు మాట్లాడుతూ నేహశ్రీ పాఠశాలలో 2010-2011నుండి 2022-2023 వరకు చదువుకున్నారని, పాఠశాల విద్య 2010-20232017-18 లో నవోదయ సీటు వచ్చినా, దానిని కాదనుకుని మా పాఠశాలలోనే 10వ తరగతి వరకు చదువు పూర్తి చేసుకుందన్నారు. పదవ తరగతిలో మార్కులు 593 స్టేట్ 3వ ర్యాంక్, ఇంటర్మీడియట్ మార్కులు 989, స్టేట్ 4 వ ర్యాంక్వచ్చిన దన్నారు. జెయియి అడ్వాన్స్‌డ్ ర్యాంకు 4191రాగా, ఐఐటీ ఖరగ్‌పూర్ లో ఎంచుకున్న బ్రాంచ్ మెకానికల్ ఇంజినీరింగ్ అని తెలిపారు. నేహశ్రీ సాధించిన ఈ ఘన విజయం మా పాఠశాలకు, మా విద్యార్థులకు గర్వకారణమన్నారు. ఆమె కష్టపడే తత్వం, పట్టుదల ఈ విజయాన్ని సాధించడానికి దోహదపడ్డాయని, ఆమె భవిష్యత్తుకు మా శుభాకాంక్షలు."అని వారు అన్నారు. నేహశ్రీ విజయం ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## బాల్యం భవిష్యత్తుకు పునాది: ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బాల్యం కోసం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ బాలికల రక్షణ వంటి వాటిపై ప్రతి తల్లిదండ్రులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. నేటి బాలలు చదువు ర్యాంకుల ఒత్తిడి కారణంగా ఆటపాటలకు దూరం కావడం తల్లిదండ్రులు విద్యార్థులతో తగినంత సమయం కేటాయించకపోవడం వలన ఒంటరితనం వంటి సమస్యలు వారిని చుట్టుముడుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తే ఈ పరిస్థితులు మారుతాయని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ సంరక్షణ అవసరం వారు మానసికంగా, ఆరోగ్యంగా దృఢంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి, చదువుకోడానికి మంచి భవిష్యత్తు నిర్మించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి, ఇటువంటి పిల్లలను ఆదుకొని వారిని మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలి బంగారు బాల్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ మహిళా పోలీసులు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న జరుగే సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వెలిగండ్ల మండల సిఐటియు ప్రధానకార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం వెలిగండ్ల ప్రజాసంఘాల కార్యాలయంలోవై, రమణ(అలేఖ్య) అధ్యక్షతన మండల సిఐటియు సమ్మె సన్నాహ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ కార్మికులకు సట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా 12 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్న దానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. అంగన్వాడీ, ఆశ ,కుకింగ్ ,పాఠశాల ఆయా ,ఈవో ఏ తదితర కార్మికులు చాలీచాలని జీతాలతో కొట్టుమిట్టాడుతూ ఆర్థిక జీవనం సాగిస్తున్నారని వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే తక్షణమే కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు అన్నారు. జూలై 9న వెలిగండ్ల మండల కేంద్రంలో జరిగే దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయా లని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు కే ఎస్తేరమ్మ, మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం ,రాణమ్మ, వై జయ కుమారి, ఈవో ఏ మండల కార్యదర్శి కాకర్ల నాగేశ్వరి, అంగనవాడి యూనియన్ నాయకురాలు ఎస్ చిన్న మరియమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షులు రెడ్డెం బాలాజీ ,గజ్జల రాజశేఖర్ రెడ్డి, బిల్డింగ్ వర్కర్ రాయల మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రింటర్‌ను బహుకరించిన ఉపాధ్యాయురాలు



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండలం లోని జంపని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్ గా పని చేయుచున్న ఏ. కన్యకాపరమేశ్వరి పాఠశాలకు రూ 22,000 వేల విలువచేసే వైఫై ప్రింటర్ ను బహుకరించారని హెచ్ యం బదరి నారాయణ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ మేడం ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భముగా పాఠశాలకు అత్యవసరమయిన ప్రింటర్ ను బహుకరించారన్నారు. ఈ సందర్భంగా మేడంను ఎస్ఎంసీ చైర్మన్ విజయబాబు, హెచ్మ్ బదరి నారాయణ, ఇంచార్జి హెచ్ మ్ మధుమయి, ఉపాధ్యాయులు నరసింహారావు, పార్థసారథి, రాంబాబు, శాంతిశ్రీ, మెస్సిరని, భాగ్యమ్మ, సుహానా ,థెరిసమ్మ, అభినందించారు.



## నూరు శాతం నమోదు చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల అందరిని నూరు శాతము స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యే విధంగా చూడాలని మండల విద్యాశాఖ అధికారి 2 ఎన్ విజయశ్రీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అందరూ పిల్లలు కచ్చితంగా 100% నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని సచివాలయ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

## నేడు ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో మండల పూజ

### - సహాయ కమిషనర్ తిమ్మానాయుడు



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజన ేయస్వామి ఆలయం వద్ద శనివారం మహా మండల పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సహాయ కమిషనర్ ఎం తిమ్మానాయుడు తెలిపారు. గత నెల 10వ తేదీన మహాకుంభా భిషేకం నిర్వహించిన నేపథ్యంలో 41 రోజులకు కార్యక్రమాన్ని చేపట్టడం సంప్రదాయం అయినందున ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కుంభాభిషేకం ప్రధాన దాతలు, అర్చకులు, యాగ్నికులు సమక్షంలో కార్యక్రమం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఉదయం విఘ్నేశ్వరపూజతో ప్రారంభమయ్యే మండల పూజ మధ్యాహ్నాం వరకు కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద శనివారం జరిగే కార్యక్రమాలలో భక్తులు, ఔత్సాహికులు పాల్గొనాలని ఆయన కోరారు.

## జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని గోవాడ గ్రామంలో జల జీవన్ మిషన్ పనులను శుక్రవారం అధికారులు, తెదేపా నేతలు ప్రారంభించారు. రూ.59.40లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో ఈ జలజీవన్ మిషన్ పనులను చేపట్టనున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశపెట్టాయి. దీనిలో భాగంగా పైపులైన్ పనులను స్థానిక తెదేపా నేతలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, గ్రామస్తులు ప్రారంభించారు.

# జూలై 9న కార్మిక, కర్షక, ఉద్యోగుల జాతీయ సమ్మె



దర్శి, మేజర్‌న్యూస్: మోదీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లెబర్ కోడ్స్‌ని రద్దు చేయాలని, రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని కోరుచూ 2025 జూలై 9న జాతీయ సమ్మెలో కార్మికులు, రైతులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు పిలుపు నిచ్చారు. సిఐటియు దరిశి నియోజక వర్గ కార్యకర్తల సమావేశం ఈమని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగారావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం వచ్చిన ఈ 11 సంవత్సరాలలో రద్దు చేసి 4 కోడ్ బిల్లులను కార్మిక, ఉద్యోగులకు వ్యతిరేకంగా కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా తెచ్చిందని అందులో భాగంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 10 గంటల పని విధానం అమలు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం అమోదించిందని ఇది కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని అని అన్నారు. ఈ కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలపై జూలై 9న జరిగే జాతీయ సమ్మె జయప్రదం చేయడానికి దరిశి నియోజక వర్గంలో సమ్మె కరప్రతాలు, పోస్టర్స్, స్టిక్కర్స్, జనరల్ బాడీలు, గ్రూపు మిటీంగ్స్, ప్రచార యాత్రల ద్వారా సిఐటియు ప్రచారం చేయాలని ఈ సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో దరిశి, దొనకొండ, కురిచేడు, ముళ్ళమూరు మండల నాయకులు చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, ఉప్పు నారాయణ, అలూరి ఇస్సాయిల్, జాలా సుశీలా, గర్నిపూడి జాన్ సామ్యేల్, షేక్ కాలే బాషా, పంటా ఏడుకొండలు, టి.లక్ష్మీ, చిట్లా ఆదినారాయణ, అంజిబాబు, దాసు పాల్గొన్నారు.

## గిద్దలూరు నుండి హైదరాబాదుకు ఇంద్ర, వాల్వ బస్సులు నడపాలి

### - కాటమల చెన్నకేశవులు వినతి -



కంభం,మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు శుక్రవారం విజయ వాడలో ఏపీ ఎస్ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావుని, ఈడి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్ అప్పలరాజుని కలిసి వారితో గిద్దలూరు నుండి మార్కాపురం మీదుగా హైదరాబాద్ వెళ్లే బస్సులు చాలా తక్కువ ఉన్నవని ప్రస్తుతం ప్రైవేటు బస్సుల అవా నడుస్తున్న దని, ముఖ్యమైన పండగ రోజుల్లో ఎక్కువ రేట్లు పెంచుతూ సామాన్య ప్రజలకు బాగా మారుతుందని, ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని, గిద్దలూరు పరిసర ప్రాంత ప్రజలకు హైదరాబాద్ వెళ్ళుటకు ఇంద్ర వాల్వా లాంటి ఆధునికరణ బస్సులు నడపాలని కోరారు. అనంతరం వారికి వినతి పత్రం అందజేశారు. గిద్దలూరు ఆర్టీసీ డిపో పెట్టినప్పటి నుండి కూడా ఇంతవరకు వయా కంభం మార్కాపురం మీదుగా హైదరాబాద్ వెళ్ళుటకు ఇంద్రబస్సును ఏర్పాటు చేయక పోవడం వలన ప్రైవేటు ట్రావెల్స్ దాదాపు ప్రతిరోజు వెయ్యి మంది ప్యాసింజర్స్ దగ్గర అధిక ధరలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా రన్నారు. ఈ విషయంపై మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల రావుని విజ్ఞప్తి చేశారు. ఆయన స్పందిస్తూ ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని హామీ హామీ ఇచ్చారని కాటమల చెన్నకేశవులు తెలియజేశారు.

## హత్యాయత్నం కేసులో నిందితులకు శిక్ష ఖరారు



సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన బొమ్మినేని కృష్ణయ్య గోరంట్ల వీరస్వామిలపై 2020 సంవత్సరం నవంబరు 11వ తేదీన జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు నిందితులు ఒక్కొక్కరికి 17,000 జరిమానా విధించినట్లు సంతమాగులూరు సిఐ కె వెంకటరావు ఎస్సై ఎం పట్టాభి రామయ్య తెలిపారు హత్యాయత్నం జరిగిన రోజున బాధితులు కొమ్మలపాడు లో సాయంత్రం ఏడు గంటల సమయంలో బెండకాయలు లోడ్ చేసి తిరిగి కుందుర్తి బయలుదేరుగా కొమ్మాలపాడు కుందుర్రు గ్రామాల మధ్య ఎన్ఎస్పి కాలువ వద్ద నిందితులు మాటు వేసి హత్యాయత్న ప్రయత్నం చేశారు ఆనాటి ఈ ఘటనలో బాధితులు బొమ్మినేని కృష్ణయ్యకు కుడికాలు విరుగగా గోరంట్ల వీరస్వామి కి కుడి చేయి విరుగగా ఆనాటి ఎస్సై జి శివన్నారాయణ ఘటన స్థలానికి వచ్చి సాక్షాధరాలు సేకరించి హత్యాయత్నం కేసుగా నమోదు చేశారు శుక్రవారం ఈ కేసు పై జడ్జి స్పందిస్తూ నిందితులు ఆరుగురుకు ఏడు సంవత్సరాల కఠిన కారాగాల శిక్ష ఒక్కొక్కరికి 17,000 జరిమానా విధించినట్లు సీఐ వెంకటరావు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు ఈ కేసులో నిందితులుగా జడ వెంకటేశ్వర్లు జడ వీరాంజనేయులు జడ వెంకటరావు జడ శ్రీనివాసరావు జడ గోపి కొనికి యోగయ్య ఉన్నట్లు పోలీసులు తెలిపారు

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

### - ఏఎంసి ఛైర్మన్ కౌతరపు జనార్ధన్ -

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ ప్రజల సమస్యలను అర్జీల ద్వారా స్వీకరించి సంబంధిత అధికారులతో సత్వరమే పరిష్కార దిశగా చేపట్టిన కార్యక్రమమే ప్రజాదర్బార్ అని ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్ధన్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం ఆపార్టీ నాయకులు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పలు ప్రాంతాల ప్రజల నుండి వారు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంకు మొత్తం 110అర్జీలు అందాయన్నారు. వీటిలోపెన్షన్ లకు 20 అర్జీలు, ఇళ్ల స్థలాలకు 85 అర్జీలు, ఇతర సమస్యలు 5 అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలన్నిటిని ఆయా శాఖా అధికారులకు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ నాయకులు గంజి పురుషోత్తం, కారంపూడి పద్మిని, ప్రసన్న పాల్గొన్నారు.

## బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలి: ఎంఈఓ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ మాదిరిగా చేపట్టే క్రమంలో గ్రామాలలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని అనే సంకల్పం చేపట్టిందని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బడి బయట ఉన్న విద్యార్థులను బడిలో చేర్చే కార్యక్రమంపై అవగాహన చేపట్టారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎంవి రమణమూర్తి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బంగారు బాల్యం గురించి ఆదాలేని విద్యార్థుల సమస్యల గురించి ఈ అవగాహనలో కల్పించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మీ సచివాలయ పరిధిలోని ఉన్న పాఠశాలలో ఇటీవల బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి మళ్లీ బడిలో చేర్పించే విధముగా కృషి పట్టుదలతో ఈ కార్యక్రమం చేపట్టాలని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పీర్ల పండుగ ప్రారంభం

### - మతసామరస్యానికి చిహ్నంగా పదిరోజుల వేడుకలు



పామూరు, మేజర్ న్యూస్: మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగ నేటి నుంచి ప్రారంభమైంది. జూలై 7 వరకు హిందూ-ముస్లింలు కలిసి ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మహమ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ కర్బాల యుద్ధంలో చేసిన త్యాగాలను స్మరించేందుకు ఈ పండుగను జరుపుకుంటున్నారు. నెలవంక దర్శనంతో మొహరం మాసం మొదలవుతుందని ముజువర్లు తెలిపాం



## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధికి సహకారం అందించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నారపురెడ్డి మాలకొండారెడ్డి తన మనుమరాలు సహస్రారెడ్డి పేరు మీద విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన మౌళికవసతులు కల్పించడం అందులో భాగంగా విద్యార్థుల చదువుకు నోటుబుక్స్ అందించడం అభినందనీయమని దాత నారపురెడ్డి మలకొండారెడ్డికి అభినందనలు తెలుపుతున్నట్లు అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదువుకుని గ్రామానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, దాత మాలకొండారెడ్డి, ఉపాధ్యాయులు కె.చెన్నయ్య, జి.రామకృష్ణ, యన్.గాంధి, స్థానికులు పులి రామిరెడ్డి, తోట లక్ష్మీనారాయణ, పులి రామచంద్రారెడ్డి, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను విజవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెనుబరి రవీంద్రబాబు అన్నారు. గురువారం కనిగిరి మున్సిపాలిటీ నందు దర్శి చెంచయ్య భవన్‌లో రాష్ట్ర మహాసభల కరపత్రాలను సిపిఐ కనిగిరి నియోజకవర్గ నాయకులు చేతుల మీదుగా రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు నెలలో 20, నుండి 25 వ తేదీ వరకు ఒంగోలులో జరుగు తాయని తెలిపారు. కార్మికులు కష్టజీవులు అండగా ఉండేందుకు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్య దర్శి జిపి రామారావు, కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, ఏఐటీయూసీ నాయ కులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, ఏఐటియుసి నాయకులు కాసిం పీరా పాల్గొన్నారు.

## బొట్లగూడూరులో ఉచిత నట్టల మందుల పంపిణీ



పామూరు, మేజర్‌న్యూస్: పశుసంపదను పరిరక్షించి రైతుల ఆదాయాన్ని నిలబెట్టే లక్ష్యంతో ప్రభుత్వ పశువైద్య విభాగం చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి ఆదేశాలతో టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి శుక్రవారం బొట్లగూడూరు పంచాయతీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి చెందిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసి వయస్సు బరువు మేరకు డోసులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రగొల్ల బాల, టిడిపి నాయకుడు కోటపాటి రాజా, వెటర్నరీ అసిస్టెంట్ విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ఒంగోలు అసెంబ్లీ టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షునిగా మురళీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షునిగా 21డివిజన్‌కి చెందిన పొన్నర్సు మురళి కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్టీల అభ్యున్నతితో పాటు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్ బృందం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట హైస్కూలు, స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సమతా నగర్, నవాబుపేట, విరాట్‌నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను శుక్రవారం స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్, సంతనూతలపాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఈ.ఆర్.వో) యస్.వర కుమార్, సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్. ఎల్.నారాయణ రెడ్డి, బిఎల్ఓలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో రాంపులు, విద్యుత్, తాగునీటి, టాయిలెట్ సౌకర్యాలను అధికారుల బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవికుమార్, ఎన్నికల ఆపరేటర్లు కే.అనిల్, పి.అనిల్ కుమార్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## నషా ముక్తా భారత్ అభియాన్ ప్రదర్శన



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు త్రిపురాంతకం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నషా ముక్తా భారత్ అభియాన్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నేటి యువతరం మద్యం, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు కలిగించే అంశంపై మండల ప్రజలకు అవగాహన కలిగించేందుకు గురువారం తలకారులతో స్థానిక ఎస్సై శివ బస్వరాజ్ ఆధ్వర్యంలో ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాలు మద్యం వంటి వాటికి నేటి యువత బానిస కావద్దని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా త్రిపురాంతకంలోని ప్రధాన రహదారిలో ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంజయ్ మరికొందరు పోలీసులు విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

# రుణ మంజూరులో ఉదారతతో వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లకు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్: కౌలు రైతులకు, అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పిఎం సూర్యఘర్ యోజన పథకం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారతతో వ్యహారించాలని జిల్లాకలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు రుణాల మంజూరు మరియు పిఎం సూర్య ఘర్ పథకం క్రింద లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.25,045.91 కోట్లగా నిర్ణయించడం జరిగిందని ఈలక్ష్య సాధనకు బ్యాంకర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రవి కుమార్, శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జి.ఎం. శ్రీనివాస రావు, ఎస్.సి కార్పోరేషన్ ఈడి అర్జునానాయక్, సిపిడిసిఎల్ ఎస్.ఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా ఏడాది పూర్తిపై అన్సారియాకు ఏపిడబ్ల్యుజెఎఫ్ అభినందనలు

### జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీకి వినతి





ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఏ.తమీమ్ అన్సారియా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది. శుక్రవారం ప్రకాశం భవనంలోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఎస్‌వి బ్రహ్మం మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజానీకానికి నిత్యం సేవ చేయాలని పరితపించే కలెక్టర్ తమీమ్‌అన్సారియా అని కొనియాడారు. 'బంగారు బాల్యం కార్యక్రమానికి స్కోచ్ అవార్డ్ సాధించటం సంతోషంగా ఉందన్నారు. పిఫోర్ కార్యక్రమ ప్రత్యేక మార్గదర్శిగా కలెక్టర్ వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాధిత కుటుంబాలను దత్తత తీసుకోవాలనే నిర్ణయం అభినందనీమన్నారు. భవిష్యత్లో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని జర్నలిస్టులు కలెక్టర్‌ను కోరుతూ ఆర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎతమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించడానికి మీడియా పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అందరి -సహకారంతో జిల్లాను ప్రగతి పదంలో నడుపుతామన్నారూ. జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ రాయితీ, కోసం డిఇఒకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇస్తామని, ఉత్తర్వులు అమలు చేయాలని డిఇఒ ద్వారా మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సినియర్ జర్నలిస్టులు షేక్ ఫైరోజ్ బెగ్, పి.విజయభాస్కర్ రెడ్డి, రవికిరణ్, ఎం. అంజయ్య, పి9 మేనేజింగ్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, జిల్లా కార్యదర్శి దాసరి సునీల్, కోశాధికారి వి.కోటయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ ఖుషీదా, జిల్లా కమిటి సభ్యులు ఎం.ప్రసాద్ బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి ఎల్.రాజు, బోడ్డు శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్ కెమెరామెన్ టి.బాలాజి కుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## టిడిపి ఒంగోలు నగర మైనార్టీ సెల్ అధ్యక్షునిగా సిలార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గుంటూరు రోడ్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో గురువారం జరిగిన సంస్థాగత ఎన్నికలలో టిడిపి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ మైనారిటీసెల్ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు షేక్ సిలార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శిలార్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకి, తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనార్ధన్ తనపై పెట్టిన బాధ్యతలను నిజాయితీగా నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## డ్వాక్రా సంఘాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: ఎమ్మెల్యే కొండయ్య



చీరాల,మేజర్‌న్యూస్: సాంకేతిక నైపుణ్యం డిజిటల్ విప్లవంతో రాష్టాన్ని ముందుకు తీసుకెళ్తున్న అపర మేధావి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. చీరాల మున్సిపాలిటీ ప్రాంగణంలో శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 56 మంది ఆర్పీలకు డిజిటల్ ట్యాబ్‌లు, అదే విధంగా 56మంది డిజి లక్ష్మిలకు బయోమెట్రిక్ పరికరాలను ఎమ్మెల్యే మాలకొండయ్య చేతులమీదగా అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా ఆర్థిక అభివృద్ధికి పొదుపు సంఘాలు అత్యంత కీలకంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా వివిధ రణ సదుపాయాలను స్వయం శక్తులుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గతంలో కేవలం మాస్కు అడిగినందుకే ఓడాక్టర్ను చిత్ర హింసలు పెట్టిన వైసీపీ ప్రభుత్వం తీరు ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మరిచిపోలేని సన్నివేశం అని చెప్పారు. అయితే అటువంటి రోజుల నుంచి సుపరిపాలన దిశగా ఉద్యోగుల పట్ల నిబద్ధత ఉన్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని గుర్తుచేశారు. కార్యక్రమాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్‌రషీద్, డిఈ రఘురాం, టిపిఓ శ్రీనివాసరావు, మెప్మా సిటీ మేనేజర్ డిసిహెచ్ కొండయ్య, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు గిరిజనులకు అందాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని గారపెంట చెంచుగూడెంలో ధర్తీ ఆపా జన్‌జాతీ అభియాన్ అవగాహన, ప్రయోజన సంతృప్తికరం శిబిరం గిరిజన సంక్షేమం విజన్ నుండి మిషన్‌కు అను కార్యక్రమం మీద గారపెంట గూడెంలోని చెంచు కమ్యూనిటీ హాల్లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎమ్మార్వో కే వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో వై.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది హాజరై జెన్ జాతీయ గౌరవార్థ వేడుకలు గిరిజన సాధికారత విక్షిత్ భారీ పీఎం జన్మన్ కార్యక్రమం మీద ఎమ్మార్వో మాట్లాడడం జరిగింది. మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డ్ పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పీఎం ఉజ్వల యోజన ఆయుష్మాన్ భారత్ కాల్ పిఎంకె యోజన కిసాన్ క్రెడిట్ కార్డ్ పీఎం యోజన పిఎం జన్మన్ జ్యోతిభీమ యోజన పిఎం విశ్వకర్మ పీఎం మాతృ వందన యోజన క్యాస్ట్ సర్టిఫికెట్ సర్టిఫికెట్ మిషన్ ఇంద్రధనస్సు యన్ఆర్ ఈజిఎస్ ముద్ర యోజన వందన యోజన పోషణ అభియాన్ స్టాండ్ ఆఫ్ ఇండియా స్కీం బెల్ పెయింటింగ్స్ ఎట్ హ్యాపీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కార్డ్ పివిటిసి హౌస్ వోల్డ్ గుర్చి గూడెంలో ప్రతి ఒక్కరికి తెలియాలని ఇలాంటి కార్డ్స్ మొత్తం కూడా పొందుకోవాలని గవర్నమెంట్ చేస్తు న్న ప్రతి పనిని అందరూ సద్వినియోగం చేసుకోవా లని ఎమ్మార్వో తెలియపరచడం జరిగి నది. అలాగే మండల ఈఓపీ ఆర్డి వై.శ్రీనివా సులు మాట్లాడుతూ ఆధార్ సెంటర్స్ ఎవరికైతే ఆధార్ కార్డ్స్ లేవు ఆధార్ సెంటర్స్ ఏర్పాటు చేస్తాం అలా ఆధార్ కార్డ్ లేని వారు అతనికి వాళ్ళు బయోమెట్రిక్ పడినవారు ఉపయోగించుకోవాలని తెలియపరుస్తూ ఎమ్మార్వో చెప్పినటువంటి విధంగా అన్ని అందరూఉపయో గించుకోవాలని తెలియప రుస్తూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడా లని తెలియపరి చారు. కార్యక్రమా నికి మండలంలో అసిస్ట్ ఎన్జీవో కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది అందరూ హాజరై విషయాలను తెలియపరిచారు.

## సకాలంలో ఒకటో తరగతిలో చేరితేనే 'తల్లికి వందనం'

– చీరాల డిప్యూటీ డీఈవో గంగాధరరావు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఒకటో తరగతిలో చేరే విద్యార్థులకు ఈనెల 30వ తేదీ నాటికి అడ్మిషన్లు పూర్తి కావాలని చీరాల డిప్యూటీ డిఇఓ డి.గంగాధరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం శుక్రవారం సాయంత్రం జరిగింది. సమావేశానికి ఎంపీడీవో బి. సింగయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చీరాల డిప్యూటీ డిఇఓ డి. గంగాధరరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, సచివాలయాల సిబ్బంది నేతృత్వంలో 5 సంవత్సరాలు నిండిన చిన్నారుల వివరాలు తెలిసే వీలుంటుందన్నారు. అలాంటి వారిని గుర్తించి సమీపంలోని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. చీరాల డివిజన్ పరిధిలో గత ఏడాది ఒకటో తరగతిలో 12,407 మంది చేరగా ఈ ఏడాది ఇప్పటి వరకు 11,911 మంది మాత్రమే చేరారని మిగిలిన వారికోసం కసరత్తు నిర్వహించాలని పలు ప్రభుత్వ శాఖల సిబ్బందికి సూచించారు. సమావేశంలో సీడీపీవో డి కృష్ణకుమారి, ఎంఈవో 2 బూదాటి సుధాకరరావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వేములపాడు రోడ్డులో వాహనాలు తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతుని పాడు వేములపాడు రోడ్డులో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో గుర్తు తెలయని వ్యక్తులు యాప్ ద్వారా మోసాలు చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ గమనించాలని తెలియజేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారిన పడిన సంఘటనను గుర్తు చేశారు. అనంతరం ఈ-చలానా నిర్వహించారు.

## రైలు కిందపడి వృద్ధుడి బలన్మరణం

బాపట్ల , మేజర్‌న్యూస్: బాపట్ల రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కి లైన్ మాన్ సైదులు విధులు నిర్వహిస్తుండగా పట్టాలపై పెదనందిపాడు ఫ్లైఓవర్ కింద మృతదేహాన్ని గుర్తించాడు. రైల్వే ఎస్సై మనోజ్ కుమార్ రెడ్డికి, జి ఆర్ పి ఎస్ ఐ సరస్వతికి సమాచారం అందించాడు. ఎస్ఐల ఆదేశాల మేరకు ఆర్పిఎఫ్ ఏ ఎస్ ఐ శ్రీనివాసరావు, జి ఆర్ పి కానిస్టేబుల్ సతీష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి గుర్తుతెలియని మృతదేహం కింద యేసు నమోదు చేసుకొని పంచినామాలు నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాల శివగారానికి తరలించారు. మృతుడి కుడి చేతి వేలుకు వెంకటేశ్వర స్వామి ఉంగరం ధరించి ఉన్నాడని తెలిపారు సుమారు 60 సంవత్సరాలు వయసు ఉంటుందని అన్నారు. మృతుని వివరాలు తెలిసినవారు ఆర్పిఎఫ్ స్టేషన్ నందు గాని జిఆర్పిఎఫ్ స్టేషన్ నందు గాని సంప్రదించాలని కోరారు. ఉదయం 9 గంటలకు కోయంబత్తూర్ స్పెషల్ ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలియజేశారు.

## సర్వ సభ్య సమావేశంలో గళంవిప్పిన తాండ్ర




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు పలు సమస్యలపై గళం విప్పారు. మండల పరిధిలో నేషనల్ హై వే పక్కనే ఉన్న ఎఫ్ సి ఐ గొడౌన్ నుంచి ముక్కు పురుగులు విపరీతంగా వస్తున్నాయని దీని వల్ల నల్లమోతువారిపాలెం, ఎంవిరాజుపాలెం, సత్యవతిపేట గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో పురుగులు 4 నుంచి 7 గంటల సమయంలో కళ్ళల్లో కూడా పడటం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని గోడౌన్ నిర్వాహకులతో చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.వ్యవసాయ శాఖ పై మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారులు మరియు సివిల్ సప్లై అధికారులు సమన్వయంగా పని చేస్తే రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను దూరం చేయవచ్చు అని సూచించారు.విద్యాశాఖ పై మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలను స్థానిక ప్రజా ప్రతినిధులుగా ఎంపీటీసీ లకు సర్పంచ్ లకు తెలియ జేస్తే పాఠశాలల అభివృద్ధికి తోడ్పడతారు అని తెలియ జేశారు.గృహ నిర్మాణ శాఖ పై మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మంజూరు చేయబడే హౌసింగ్ లోన్ ల విషయాలు పై గ్రామ సభలలో ఎక్కువగా ప్రచారం చేసి తెలియ జేస్తే పేదలకు మేలు జరుగుతుంది అని అన్నారు.ప్రతిష్ఠాత్మకంగా మండలంలో జరపబడే మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి గైర్హాజరు అవుతున్న శాఖ ల అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నీ పరిషత్ అధికారులను ఎంపీటీసీ తాండ్ర కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజనీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పిఓగా మారటం వల్ల బహుళ ప్రయోజనాలు





దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం వేదికగా కెవికె కార్యక్రమ సమన్వయకర్త డా.జి రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గుర్తించబడిన 29 పి.ఎ.సి.ఎస్ సభ్యులకు ఎఫ్.పి.ఓపై శిక్షణా కార్యక్రమాన్ని అపకబ్, విజయవాడ సౌజన్యంతో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఆప్కాబ్ ఏ.జి.ఎం, సి.హెచ్. ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎఫ్.పి.ఓల ప్రాముఖ్యతను గ్రహించి, సాంకేతికత, ఇన్పుట్లు, క్రెడిట్, మార్కెట్లకు మెరుగైన అందుబాటు కోసం రైతుల సామూహిక సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా రైతులను బలోపేతం చేయడానికి 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటు, ప్రచారం' అనే ప్రతిష్ఠాత్మక పథకాన్ని భారత కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతనంగా గుర్తించిన 29 పి.ఎ.సి.ఎస్ సభ్యులకు ఎఫ్.పి.ఓ గుర్తింపు సర్టిఫికేట్ అతిధుల చేతులపై అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓ.భాను ప్రకాశ్, డిపిడిఎం, ప్రకాశం, ఎన్ఎవిఆర్ హర్షవర్ధన్, డిపిడిఎం, బాపట్ల ఇఫ్కో సభ్యులు పాల్గొన్నారు.

## భూమి కోల్పోయిన హాజీ గౌస్‌కు న్యాయం చేస్తాం

- ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: రహదారి విస్తరణలో భూమి కోల్పోయిన బాధితుడు షేక్ హాజీ గౌస్‌కు పూర్తిస్థాయి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన విచారణలో ఆయన మాట్లాడారు. 1995లో 40 సెంట్లు భూమి కోల్పోయిన హాజీ గౌస్ హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఇటీవల రికార్డులు పరిశీలించారు. దాని మేరకు పరిహారం మంజూరుపై తుది ప్రక్రియ చేపట్టామని ఆర్డీవో తెలిపారు. సమావేశంలో తహసిల్దార్ ఆర్.వాసుదేవరావు, సర్వేయర్ స్నేహ, ఆర్అండ్‌బి ఏఈ ఫిరోజ్, బాధితుడు హాజీ గౌస్ పాల్గొన్నారు.

## పైపు లైన్ ఏర్పాటుకు భూమి పూజ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చొరవతో ప్రజల తాగునీటి ఎద్దడి తీరనుంది. గతంలో సుంకర వారి పాలెం గ్రామంలో గొట్టిపాటి లక్ష్మి పర్యటించారు ఆ సందర్భంగా ప్రజలు గ్రామంలోని తాగునీటి ఎద్దడి ఉందని పరిష్కరించాలని ఆమెను కోరారు డాక్టర్ లక్ష్మీ వెంటనే అధికారులతో మాట్లాడి నూతన పైపు లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అందులో భాగంగా పైప్ లైన్ ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఆర్డబ్యూఎస్ ఏఈ ఏ.హనుమాన్ బాబు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను నిర్వహించారు. గొట్టిపాటి లక్ష్మి ఇచ్చిన మాట ప్రకారం సుంకరవరపాలెం గ్రామానికి సాగర్ నీరు త్రాగు నీటి పైప్ లైన్ ఎక్సటెన్షన్ ఓ.హెచ్ఎస్ ఆర్ వరకు చేయడం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎ.ఈ.ఈ హనుమాన్ బాబు, సుంకర వరపాలెం టీడీపీ నాయకులు నంద గోపాల్, సాదం పాపారావు, రామ లక్ష్మయ్య, శ్రీను, బి.సుబ్బారావు, ఏ.బ్రహ్మయ్య టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సరఫరా నిలిపివేత



కొమరోలు, మేజర్‌న్యూస్: ఈనెల 28వ తేదీ నుంచి జులై నెల ఒకటో తేదీ వరకు మూడు గ్రామ పంచాయతీలలో స్వల్ప వ్యవధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు స్థానిక ఏఈ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కొమరోలు, చింతలపల్లె, సురవారిపల్లె పంచాయతీల పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పనుల కారణంగా ఉదయం 8 గంటల నుండి 11: 30 గంటల వరకు అనగా మూడున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతు ందని తెలియజేశారు. కొత్త లైన్లు వేసే కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగుతు న్నందున వినియోగదా రులు గమనించి, సహకరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# ఏడాది పూర్తిపై కలెక్టర్ అన్సారియాకు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ సభ్యుల శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా బాధ్యతలు చెప్పటి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే మీడియా కెమెరామెన్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులను జిల్లా కలెక్టర్‌కి పరిచయం చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్‌కి మీడియా ప్రతి నిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంసీఏ గౌరవఅధ్యక్షులు ఇఫ్తాకర్ భాష, ఎంసీఏ సెక్రటరీ రాజశేఖర్, ప్రతాప్ రెడ్డి, ఏపిఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్, సభ్యులు ఈటీవీ బాబు, రామరాజు శివ, మారుతీ, మనోజ్, వేస్పా, శ్రీపతి శేఖర్, డి. న్యూస్ రిపోర్టర్ సాంబయ్య పాల్గొన్నారు.

# తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తడి, చెత్త పొడి చెత్త వల్ల ఉపయోగాల గురించి గ్రామాల ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని ఎంపిడిఓ ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో పంచాయతీలో ఎంపీడీవో సందర్శించారు ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శులు మీ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వల్ల ఉపయోగాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి బాధ్యత ఉందన్నారు తద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేయు విధానం గురించి కూడా తెలియపరచాలన్నారు. వీటిపై నిర్లక్ష్యం వహించకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈయనతో పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.

# వైసీపికి జాతీయ వాసవీ సత్రాల అధ్యక్షులు దేవకీ రాజీనామా

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణానికి చెందిన జాతీయ వాసవీ సత్రాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు వైసిపికి శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు కనిగిరి నియోజకవర్గ వైసీపి ఇంచార్జి దద్దాల నారా యణ యాదవ్‌కు తన రాజీనామా పత్రాన్ని అందజేసి నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న వాసవీ సత్రముల నిర్వహణ బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహించే క్రమంలో వైసీపికి సంభందించిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన లేక పోతున్నానని తన రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని లేఖలో పేర్కొన్నారు.

# మీముఖం మీద అరటిపండును ఇలా వాడండి ..

శరీరంలో అతిపెద్ద సెన్స్ ఆర్గాన్ చర్మం. ఇది మన శరీరంలో అతి ముఖ్యమైనది అని కూడా చెప్పవచ్చు. నాడీ వ్యవస్థను రక్షించడం నుండి సమతుల్య ఆరోగ్యాన్ని సాధించడంలో సహాయపడటం వరకు ప్రతిదానికీ చర్మం చాలా అవసరం. కానీ, అటువంటి చర్మం, అన్ని అవయవాలకన్నా ఎక్కువగా ప్రభావితమవుతుంది. అవును, పర్యావరణ కాలుష్యం నుండి దుమ్ము, పొగ మరియు సూర్యుడి అతినీలలోహిత కిరణాలు మొదట చర్మాన్ని నేరుగా తాకుతాయి. అటువంటి నష్టం నుండి మీ చర్మాన్ని రక్షించడానికి మీరు ఏమి చేస్తారు?

బాడీ లోషన్ తో ప్రారంభించి, చాలా ఎక్కువ బ్యూటీ ప్రొడక్ట్స్ వాడటం చాలా మందికి మాత్రమే ప్రత్యామ్నాయం. సరే, మీరు ఏ క్రీమ్ లేదా ఔషధం ఉపయోగిస్తున్నారు, ఏది మంచిది? ఏది హాని కలిగిస్తుందని చూస్తే, మార్కెట్లో లభించే అన్ని ఉత్పత్తులు ఉత్తమమైనవి కాదా అని అనుమానం ఉంటుంది. అలాంటిదేమీ లేదు. మంచిదనే అనుమానంతో ఒకదాన్ని కొనడం మరియు ఉపయోగించడం కంటే, మన వద్ద ఉన్న వస్తువులను ఇంట్లో ఉంచడం ద్వారా మన చర్మాన్ని సురక్షితంగా ఉంచడం మంచిది కాదా?

అన్ని రకాల చర్మ సమస్యలకు, ఇంటి నివారణలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఆ మాటకొస్తే, అరటిపండ్లతో చర్మాన్ని ఎలా చూసుకోవాలో ఇప్పుడు మనం నేర్చుకోబోతున్నాం. అరటి తినడానికి ఉత్తమమైన పండు మాత్రమే కాదు, చర్మ సంరక్షణకు కూడా ఇది చాలా ఉత్తమమైనది. అరటిని చర్మానికి పూయడం ద్వారా, మీరు మృదువైన, యవ్వనంగా కనిపించే మరియు ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు.

అరటి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడానికి ఎలా సహాయపడుతుంది?

దుకాణంలో కొన్న సౌందర్య సాధనాలు లేదా చర్మ సంరక్షణ ఉత్పత్తులలో అరటిపండ్లు సాధారణ పదార్థం కాదు. ఎందుకంటే పండ్ల వినియోగం వల్ల ఆ నిర్దిష్ట ఉత్పత్తుల యొక్క షెల్ఫ్ జీవితం తగ్గుతుంది. అయితే, మీరు మంచి చర్మం పొందాలనుకుంటే, మీరు అరటిని ఇంటి నివారణగా సులభంగా ఉపయోగించవచ్చు.

విటమిన్ ఎ ఉంటుంది

అరటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి ముఖ్యమైన పోషకాలలో ఒకటి. ఇది చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి సహాయపడుతుంది. అలాగే, ఇది బాహ్య కారకాల వల్ల కలిగే చీకటి వలయాలను తొలగిస్తుంది మరియు మీకు ఆరోగ్యకరమైన గ్లో ఇస్తుంది.

పొడి చర్మం నుండి ఉపశమనం పొందుతుంది

అరటిపండ్లు తేమ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ఇది మీ చర్మంలో తేమను నిలుపుకోవటానికి సహాయపడుతుంది. ఇది చర్మపు ముడుతలను నివారించడానికి, మొటిమలు వచ్చే ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది.

చర్మ సంరక్షణ కోసం అరటిని ఎలా ఉపయోగించాలి?

చర్మ సంరక్షణ కోసం అరటిపండ్లను ఉపయోగించడానికి అనేక మార్గాలు ఉన్నాయి.

మొదట ఒక గిన్నెలో బాగా పండిన అరటిపండు తీసుకొని మాష్ చేయాలి. మెత్తని అరటి మిశ్రమాన్ని కళ్ళు మినహా ముఖం యొక్క ఇతర ప్రాంతాలకు నేరుగా వర్తించండి. సుమారు 15-20 నిమిషాలు నానబెట్టడానికి వదిలేయండి, తరువాత సాదా నీటితో శుభ్రం చేసుకోండి.

పండిన అరటిపండు తీసు కొని మాష్ చేయాలి. అప్పుడు 2 టేబుల్ స్పూన్లు పాశ్చరైజ్ చేయని పాలు జోడించండి. తర్వాత ముఖం నల్లబడిన ప్రదేశంలో పూయండి మరియు ప్రభావిత ప్రాంతంపై వర్తించండి. ఒక్కసారి ఇలా చేయండి మరియు మీరు మీ కోసం మార్పును లేదా తేడాను చూస్తారు.

ఉత్తమ తేమ పొందడానికి, అరటితో కలిపిన తేనెను వాడండి. అయితే, జిడ్డుగల చర్మం ఉన్నవారు ఈ మిశ్రమాన్ని వాడకుండా ఉండాలి. పొడి చర్మం ఉన్నవారికి ఇది చాలా ఉత్తమమైనది. ముఖ్యంగా శీతాకాలంలో ఇలా చేయడం చర్మానికి చాలా మంచిది.

మెత్తని అరటిపండ్లు, నిమ్మరసం మరియు కొద్దిగా శెనగ పిండిని వేసి ఫేస్ ప్యాక్‌లో బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌గా ముఖం మీద వేసి రాయండి. మూసుకుపోయిన చర్మ రంధ్రాలు, బ్లాక్‌హెడ్ మరియు వైట్ స్పాట్ సమస్యలు ఉన్నవారికి ఇది బాగా పనిచేస్తుంది.

# వీరయ్యచౌదరి హత్య కేసులోని ఇద్దరు నిందితుల పరారీకి యత్నం

## – కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన వీరయ్య హత్య కేసులోని ముద్దాయిలు బూరగుంట్ల వినోద్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు, ఓబిలి నాగరాజు తండ్రి శ్రీను, ఆళ్ల సాంబశివరావు తండ్రి అంజయ్య, గొల్ల రిత్వేంద్ర బాబు అలియాస్ నాని తండ్రి శ్రీనివాసులులను దర్యాప్తు అధికారైన ఒంగోలు డిఎస్పీ రావిపాటి శ్రీనివాసరావు గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీకి తీసుకొని వారిని విచారించారు. వారిలో వినోద్ కుమార్, సాంబశివరావులను విచారించు సమయంలో వారు తెలిపిన వివరాలు మేరకు వారు హైదరాబాద్ వెళ్లి ముప్పా సురేష్‌ని ఇంట్లో కలిసినట్లు, ఆ సమయంలో సురేష్ కుటుంబ సభ్యులు కూడా ఉన్నట్లు చెప్పారు. దీనికి సంబంధించి కూడా పూర్తి వివరాలు కొరకు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వినోద్ కుమార్‌కు ముప్ప సురేష్ తన వ్యాపార డైరెక్టర్ ద్వారా సుమారు లక్ష రూపాయల వరకు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేసినట్లు తెలిపారు. ఈ రోజు మధ్యాహ్నం ఓబిలి నాగరాజు, గొల్ల రిత్వేంద్ర బాబులను డిఎస్పీ విచారణ నిమిత్తం బయటకు తీసుకుని వెళ్ళగా, ఆ సమయంలో ఓబిలి నాగరాజు తన బట్టల బ్యాగును పడవేసిన ప్రదేశం చూపిస్తానని చెప్పి లింగారెడ్డి అపార్ట్మెంట్ వీధిలో చివరిగా మంగమూరు రోడ్డు కలిసే వద్ద కాలవ దాకా తీసుకువెళ్లినట్టు, తర్వాత వారిని జీపులో ఎక్కిస్తుండగా వారిద్దరూ పోలీస్ వారిని నెట్టి పారిపోవుటకు కొంత దూరం పరిగెత్తగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి వారిని తిరిగి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై గార్డ్ ఇంచార్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు.

# నుచ్చుపొదలో రిజ్వాన్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

## పువ్వాడి వెంకటేశ్వర్లు చేతులమీదుగా ప్రారంభోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని నుచ్చుపొద గ్రామంలో రిజ్వాన వాటర్ ప్లాంట్‌ను టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ప్రజల్లో హర్షాతిరేకాలను కలిగించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, నుచ్చుపొద ఉపసర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి అధ్యక్షుడు కామినేని సూర్యప్రకాశరావు, యూనిట్ ఇంచార్జ్ హనీఫ్, ఉపాధ్యాయులు పోక లోకనాథం, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బెల్లంకొండ నాయబ్ రసూల్, కౌలూరి చిన్న కాసిం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కౌలు రైతులందరూ కౌలు కార్డులు తప్పనిసరి తీసుకోవాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రయోజనాలు తెలిపే కౌలు రైతులందరూ కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నందనమును వారి కండ్రిగ గ్రామంలో రైతులతో సమావేశం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల రైతులకు కలిగే మేలును వివరించి రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే ఈ మండలంలో ఇప్పటివరకు పంపిణీ చేసిన పచ్చి రొట్టె విత్తనాలైన ముఖ్యంగా జనుము వివరాలు సేకరించారు. ఈ మండలానికి కేటాయించిన ఎరువులు 130 క్వింటాలు జనుములు గాను 420 మంది రైతులకు, 50 క్వింటాలు జిలుగులు గాను పదిమంది రైతులకు సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ చేశామన్నారు. ఈ అవగాహనలో రైతులకు కల్పించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు.